07–08–2020

అమరావతి

# ఏపీలో టెస్టులు, ట్రేసింగ్ భేష్

- బ్రిటిష్ హైకమిషనర్ ప్రశంస
- సీఎం శ్రీ వైయస్.జగన్‌తో వీడియో కాన్ఫరెన్స్
- అంబులెన్స్‌ల నిర్వహణలో ఇంగ్లండ్ ఎన్‌హెచ్‌ఎస్ భాగస్వామ్యం

అమరావతి :

– బ్రిటిష్ దౌత్యాధికారులతో సీఎం శ్రీ వైయస్.జగన్ వీడియో కాన్ఫరెన్స్.

– వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న భారత్‌లో బ్రిటిష్ తాత్కాలిక హై కమిషనర్ జాన్ థాంప్సన్, డిప్యూటీ హైకమిషనర్ ఆండ్రూ ఫ్లెమింగ్

– కోవిడ్ నివారణా చర్యలు, వైద్య సేవలు, పరిశోధనలు, సాంకేతిక అంశాలపై చర్చ.

– కోవిడ్‌నివారణలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించిన బ్రిటిష్ హైకమిషనర్

వీడియో కాన్ఫరెన్స్‌లో బ్రిటిష్ తాత్కాలిక హైకమిషనర్, జాన్ థాంప్సన్ ఏమన్నారంటే..:

– కోవిడ్ లాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచంలోని దేశాలు కలిసిపనిచేయాల్సిన అవసరం ఉంది

– భారత్ – యూకేలు రెండూ కూడా కోవిడ్‌ను ఎదుర్కొనే విషయంలో కలిసి పనిచేస్తున్నాయి.

– పరిశోధనలు, వ్యాక్సిన్ తయారీ, ఔషధాల తయారీలో పరస్పరం సహకరించుకుంటున్నాయి.

– వ్యాక్సిన్ యూకేలో తయారవుతోంది. భారత్‌లో ఈ వ్యాక్సిన్‌ను ఉత్పత్తిచేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

– ఏపీలో ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపరచడానికి తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం.

– భారీగా టెస్టులు చేయడంలో, పాజిటివ్ కేసులను గుర్తించడంలో ఆంధ్రప్రదేశ్ విశేషంగా పనిచేస్తోంది.

– అలాగే కోవిడ్ వల్ల మరణాలు రేటు పూర్తిగా అదుపులో ఉండడం ప్రశంసనీయం.

– టెలీమెడిసిన్ లాంటి కొత్త విధానాలు ముందుకు తీసుకెళ్తున్నారు.

– వైద్య, విద్య, ఆరోగ్య రంగాల్లో ఏపీ ప్రభుత్వం మంచి చర్యలను తీసుకుంటోంది.

— ఏపీ మెడ్ టెక్‌జోన్‌తో ఇటీవలే అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాం. కోవిడ్ నివారణకోసం వాడే వైద్య పరికరాల తయారీకి ఈ ఒప్పందం ఉపయోగపడుతుంది. ఈవిషయంలో స్టార్టప్ కంపెనీలను యూకే ప్రోత్సహిస్తుంది. కరోనా విపత్తును ఎదుర్కొనే ప్రక్రియలో కలిసి ముందుకు సాగడానికి ఇది ఉపయోగపడుతుంది.

— ఇంగ్లండ్‌కు చెందిన నేషనల్ హెల్త్‌మిషన్ భాగస్వామం 108, 104 లాంటి అంబులెన్స్‌ల నిర్వహణలో ఉత్తమ పద్ధతులు, టెక్నాలజీలకు దారితీస్తుంది.

— కోవిడ్ పరిస్థితులు సద్దుమణిగాక బ్రిటన్ రావాల్సిందిగా సీఎం శ్రీ వైయస్.జగన్‌ను బ్రిటిష్ హైకమిషనర్ ఆహ్వానించారు.

**వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం శ్రీ వైయస్.జగన్:**

— రాష్ట్రంలో కోవిడ్ టెస్టులు పెద్ద ఎత్తున చేస్తున్నాం.

— సగటున రోజుకు 62వేల వరకూ పరీక్షలు చేస్తున్నాం...

— 90శాత పరీక్షలు కోవిడ్ క్లస్టర్లలోనే చేస్తున్నాం.

— దీనివల్ల కేసులు బాగా నమోదవుతున్నాయి.

— కోవిడ్‌సోకిన వారిని వేగంగా గుర్తించి.. వారిని ఐసోలేట్‌చేయడానికి, వైద్యం అదించండానికి తద్వారా మరణాలు రేటు తగించడానికి ప్రయత్నిస్తున్నాం.

— మరణాలు రేటు దేశం సగటుతో పోలిస్తే చాలా తక్కువ.

— మరణాల రేటు దేశంలో 2.07 శాతం, ఏపీలో 0.89 శాతం

— నాణ్యమైన వైద్య సేవలను అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం.

— హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పుడు అన్ని రకాల పెద్ద ఆస్పత్రులు, వైద్య సేవలు అక్కడే అభివృద్ధి చెందాయి..

— అలాంటి సదుపాయాలు ఇక్కడ లేవు..

— మేం అధికారంలోకి వచ్చేసరికి ప్రభుత్వ ఆరోగ్య రంగంలో వైద్య సదుపాయాలు అంతంత మాత్రమే

— ప్రస్తుతం ప్రజారోగ్య రంగంపై బాగా దృష్టిపెట్టాం. నాడు–నేడు ద్వారా ఆస్పత్రులను అభివృద్ధిచేస్తున్నాం.

— 16 కొత్త మెడికల్ కాలేజీలను కాలేజీలు, ఆస్పత్రులు తీసుకువస్తున్నాం.

— గ్రామ, వార్డుల వారీగా క్లినిక్స్ నిర్మిస్తున్నాం.

— ప్రతి పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా హాస్పటిల్, జిల్లా ఆస్పత్రి, బోధనాసు పత్రులను బాగా అభివృద్ధిచేయబోతున్నాం జాతీయ ప్రమాణాలతో అభివృద్ధిచేస్తున్నాం.

— కోవిడ్‌కు వ్యాక్సిన్ వచ్చేంతవరకూ మనం దాంతో కలిసి బతకాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

— ఈలోగా మరణాలు సంభవించకుండా తీసుకోవాల్సిన చర్యలన్నీ తీసుకుంటున్నాం.

— ఆక్స్‌ఫర్డ్ తయారుచేసిన వ్యాక్సిన్‌ను డిసెంబర్ నాటికి అందుబాటులోకి వస్తుందని చెప్తున్నారు.

— బ్రిటన్ సహకారం మారాష్ట్రానికి చాలా అవసరం, మీకు ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తాం.

— ఆస్పత్రులకు ఆలస్యంగా వస్తున్నందువల్లే కోవిడ్ మరణాలు వస్తున్నాయి.

— ఎంత త్వరగా వస్తే.. అంతగామరణాలు తగ్గించవచ్చు.

— 10వేలకుపైగా రెమిడెసివర్ ఇంజక్షన్లు వాడి చాలా మందికి మెరుగైన వైద్యాన్ని అందించాం.

— త్వరగా ఆస్పత్రికి రావడం అన్నది చాలా ముఖ్యం.